రిపోర్టర్లు కావలెను
తొలి సమయం
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!
సంపుటి : 02 సంచిక : 302 గురువారం 20-11-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-

## ఈసీపై ఆరోపణలు.. రాహుల్ గాంధీకి 272 మంది ప్రముఖుల లేఖ



- లేఖపై సంతకం చేసిన వారిలో రిటైర్డ్ న్యాయమూర్తులు, మాజీ అధికారులు, సైనికాధికారులు, రాయబారులు
- సొంత రాజకీయాల కోసం ఆధారాలు లేని ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం
- అధికారులపై బెదిరింపులకు పాల్పడుతున్నారని లేఖలో పేర్కొన్న ప్రముఖులు

2లో

## సౌదీ మృతుల కుటుంబ సభ్యుల కోసం ప్రత్యేక విమానం ఏర్పాటు చేయాలి: కవిత



- సౌదీ బాధితుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత
- ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదుకోవాలని డిమాండ్
- ప్రకటించిన ఎక్స్‌గ్రేషియా వెంటనే అందించాలని విజ్ఞప్తి

2లో

## షేక్ హసీనా అప్పగింతకు భారత్ విముఖత... బంగ్లాదేశ్ కీలక నిర్ణయం



- షేక్ హసీనాకు మరణశిక్ష విధించిన ట్రిబ్యునల్
- రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేసేలా సన్నాహాలు చేపట్టిన బంగ్లాదేశ్
- బంగ్లాదేశ్ మీడియాలో వార్తలు

2లో

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే మా లక్ష్యం

రాష్ట్రంలో స్వయం సహాయ సంఘాల మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ మొదలైంది. హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి పలువురు మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా అంతకు ముందు నెక్లెస్ రోడ్‌లో ఆమె విగ్రహానికి సీఎం నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి పాల్గొన్నారు.

**కోటి మంది మహిళలకు చీరలు :**

తెలంగాణ వ్యాప్తంగా కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. నేటి నుంచి తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం (డిసెంబరు 9) నాటికి గ్రామీణ ప్రాంతాల్లో చీరల పంపిణీ ప్రక్రియను పూర్తి చేయనున్నారు. రెండో దశలో మార్చి 1 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవం (మార్చి 8) వరకు పట్టణ ప్రాంతాల్లోని మహిళలకు అందజేస్తారు.




- ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభం
- స్వయం సహాయక సంఘాల మహిళలకు అందించిన సీఎం రేవంత్
- ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా నివాళులర్పించిన సీఎం రేవంత్‌రెడ్డి
- ఇందిరాగాంధీ విగ్రహానికి నివాళులర్పించిన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు పొన్నం, పొంగులేటి
- ఇందిరాగాంధీ విగ్రహానికి నివాళులర్పించిన మంత్రులు సీతక్క, కొండా సురేఖ

ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా చీరల పంపిణీ జరుగుతోందని మండల కేంద్రాల్లో ఘనంగా జరగాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. చీరల పంపిణీ కోసం నియోజకవర్గానికి ప్రత్యేక అధికారిని నియమించాలని, మండల కేంద్రాల్లో పండుగ వాతావరణంలో చీరల పంపిణీ జరగాలని అన్నారు. ఇందిరా మహిళాశక్తి చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని, ఆర్థికంగా మహిళలను నిలబెట్టాలని ప్రభుత్వం ఆలోచిస్తోన్నట్లు చెప్పారు.

**గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మందికి :** మహిళలకు చీరలు పంపిణీ చేసి వారి వివరాలు సేకరించాలన్న సీఎం రేవంత్, దీని ద్వారా భవిష్యత్తులో సంక్షేమ పథకాలు వర్తిస్తాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మంది మహిళలకు చీరల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీల్లో 35 లక్షల మంది మహిళలకు చీరల పంపిణీ చేస్తామని, మొత్తం కోటి మంది మహిళలకు చీరల పంపిణీ తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. మహిళా సంఘాల సమన్వయంతో చీరల పంపిణీ జరగాలని ఆదేశించారు. "శిల్పారామంలో

మిగతా 2లో



## నేను చిన్నప్పుడే తమిళం నేర్చుకుని ఉండాల్సింది : కోయంబత్తూరులో ప్రధాని మోదీ

- కోయంబత్తూరు సభలో ప్రధాని మోదీ భావోద్వేగం
- పీఎం కిసాన్ నిధులు విడుదల
- తమిళ భాషను ప్రశంసించిన ప్రధాని

**ఢిల్లీ :** తాను చిన్నతనంలోనే తమిళ భాష నేర్చుకుని ఉండాల్సింది అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. తమిళనాడులోని కోయంబత్తూరులో బుధవారం జరిగిన దక్షిణ భారత సేంద్రియ రైతుల సదస్సులో ఆయన ఈ వ్యాఖ్య చేశారు. ఓ రైతు నాయకుడి తమిళ ప్రసంగం తనను ఎంతగానో ఆకట్టుకుందని, కానీ అది పూర్తిగా అర్థం కాకపోవడంపై కొంత అసంతృప్తి వ్యక్తం చేశారు. సదస్సులో రైతు నాయకుడు పీఆర్ పాండియన్ తమిళంలో ప్రసంగించారు. అనంతరం మాట్లాడిన ప్రధాని మోదీ, "పాండియన్ ప్రసంగం తమిళంలో ఉండటం వల్ల అద్భుతం గా ఉంది. కానీ, అది నాకు పూర్తిగా అర్థం కాలేదు. ఇది చూశాక, చిన్నప్పుడే నేను తమిళం నేర్చుకుని ఉంటే బాగుండే దని పించింది" అని పేర్కొన్నారు. ప్రధాని వ్యాఖ్యలకు సభకు హాజరైన రైతుల నుంచి పెద్దయెత్తున చప్పట్లు లభించాయి. పాండియన్ ప్రసంగాన్ని తనకు హిందీ లేదా ఇంగ్లీషులోకి అనువదించి ఇవ్వాలని గవర్నర్ ఆర్.ఎన్. రవిని కోరినట్లు తెలిపారు. ఇదే వేదికపై నుంచి ప్రధాని మోదీ 'పీఎం కిసాన్ సమ్మాన్ నిధి' తాజా విడత నిధులను విడుదల చేశారు. "ఈ రోజు, దేశవ్యాప్తంగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.18,000 కోట్లు జమ చేశాం. ఈ పథకం కింద ఇప్పటివరకు

మిగతా 2లో

## మహిళా ఉగ్రవాదుల దళంతో ఇండియాపై దాడికి జైషే ప్లాన్..

- టెర్రరిస్టుల కిట్ల కోసం డిజిటల్‌గా నిధుల సేకరణ!
- భారత్‌పై మరో ఆత్మాహుతి దాడికి జైషే మహ్మద్ సన్నాహాలు ఈసారి మహిళా దళాన్ని రంగంలోకి దించే అవకాశం
- పాక్ యాప్‌ల ద్వారా ఉగ్రవాద కార్యకలాపాలకు నిధుల సేకరణ ఎర్రకోట పేలుళ్ల దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన కీలక ఆధారాలు
- ఒక్కో ఉగ్రవాదికి రూ. 6,400 చొప్పున విరాళాలు వసూలు

2



## హైదరాబాద్‌కు కేంద్ర మంత్రి శుభవార్త

- హైదరాబాద్ మెట్రో విస్తరణకు కేంద్రం, రాష్ట్రం 50:50 వాటా
- నగరంలో అదనంగా 160 కి.మీ. మెట్రో లైన్ల నిర్మాణంపై ప్రతిపాదనలు
- విశాఖ, విజయవాడ మెట్రో ప్రాజెక్టులను పరిశీలిస్తున్నామన్న కేంద్రం
- మూసీ నది అభివృద్ధికి అమృత్ పథకం కింద నిధులు అమరావతి అభివృద్ధికి సహకారం అందిస్తామని హామీ

2



## బీహార్ ఎన్డీయే శాసనసభాపక్ష నేతగా నితీశ్ కుమార్ ఖరారు



- నితీశ్‌ను కూటమి నేతగా ఎన్నుకున్న ఎమ్మెల్యేలు
- పాట్నాలోని గాంధీ మైదానంలో రేపు ప్రమాణ స్వీకారం చేయనున్న నితీశ్
- బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 200కు పైగా స్థానాలు గెలిచిన ఎన్డీయే కూటమి

**బీహార్ :** ఎన్డీయే శాసనసభా పక్ష నేతగా నితీశ్ కుమార్ ఎన్నిక య్యారు. ఎన్డీయే శాసనసభా పక్ష సమావేశంలో ఎమ్మెల్యేలు నితీశ్‌ను కూటమి నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరికాసేపట్లో గవర్నర్ ను కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన లేఖ

మిగతా 2లో

## ఒకరిని అరెస్ట్ చేసినంత మాత్రాన ఆగదు... ఒకడు పోతే మరొకడు వస్తాడు: సీవీ ఆనంద్



- సైబర్ నేరాలు ఆగడం అసాధ్యమన్న సీవీ ఆనంద్
- పెద్ద దొంగల ముఠాను పట్టుకున్నంత మాత్రాన దొంగతనాలు ఆగాయా? అని ప్రశ్న
- మనిషి అనేవాడు ఉన్నంత కాలం నేరాలు జరుగుతూనే ఉంటాయని వ్యాఖ్య

**హైదరాబాద్ :** పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' నిర్వాహకుడు ఇమంది రవి అరెస్ట్ కావడంతో పైరసీకి అడ్డుకట్ట పడినట్లేనని చాలామంది భావిస్తున్నారు. ఈ అరెస్ట్‌తో సైబర్ నేరాలు ఆగిపోతాయా అనే చర్చ జరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ హోంశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సీవీ ఆనంద్ 'ఎక్స్' వేదికగా కీలక వ్యాఖ్యలు

మిగతా 2లో

## ఐబొమ్మ రవికి మరో షాక్... పోలీసు కస్టడీకి అనుమతించిన కోర్టు




2

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే మా లక్ష్యం

3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశాం. మహిళలకు ఇందిరమ్మ క్యాంటీన్లు కేటాయించాం. ఆన్‌లైన్ మార్కెట్ కోసం అమెజాన్‌తో సంప్రదింపులు చేస్తున్నాం. మహిళల ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నాం. కోటి మంది హిళలలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం"- రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి ఆడబిడ్డలకు చీర, సారె పెట్టడం తెలంగాణ సంప్రదాయమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించామన్న సీఎం, అద్దె బస్సులకు వారిని యజమానులను చేశామని అన్నారు. స్కూల్స్ యూనిఫారం కుట్టే బాధ్యతను మహిళా సంఘాలకే అప్పగించామని అన్నారు. రాష్ట్రంలో మహిళా సంఘాలు ఉత్పత్తి చేస్తున్న వస్తువులను ఆన్‌లైన్ మార్కెటింగ్ కోసం అమెజాన్‌తో సంప్రదింపులు చేస్తున్నట్లు రేవంత్‌రెడ్డి వెల్లడించారు. 'మహిళల ఉన్నతి- తెలంగాణ ప్రగతి' పేరుతో పండగ వాతావరణంలో ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేయాలని అధికారులకు సీఎం తెలిపారు. అర్హులైన మహిళందరికీ చీరలు ఇస్తామని ఎవరూ ఆందోళన చెందవద్దని ముఖ్యమంత్రి తెలిపారు.

**ధాన్యం కొనుగోళ్ల బాధ్యత మహిళా సంఘాలకే :**

సచివాలయం నుంచి జిల్లాల్లోని మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలోని మహిళలందరినీ తోబుట్టువుగా భావించి ప్రభుత్వం చీరల పంపిణీ చేపట్టిందని తెలిపారు. బస్సులకు మహిళలను యజమానులను చేశామని సీఎం తెలిపారు. యునిఫాంలు కుట్టే బాధ్యతను అప్పజెప్పడం వల్ల మహిళా సంఘాలకు రూ. 30 కోట్ల ఆదాయం వచ్చిందని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల్లో రూ. 534 కోట్ల పనులు జరిగాయని తెలిపారు. ధాన్యం కొనుగోళ్ల బాధ్యతను కూడా మహిళా సంఘాలకే అప్పగించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

**నెలకు రూ.2 లక్షల లాభం :**

శిల్పారామం పక్కన వందల కోట్ల విలువైన 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశామని సీఎం తెలిపారు. మహిళా సంఘాల ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్ కల్పించే లక్ష్యంతో అమెజాన్‌తో సంప్రదింపులు జరుపుతున్నట్లు సీఎం వెల్లడించారు. వివిధ జిల్లాల నుంచి కలెక్టర్లు, మహిళా సంఘాల ప్రతినిధులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. పెట్రోలు బంకు ఎలా నడుస్తోందని నారాయణపేట జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతిని సీఎం అడగ్గా నెలకు రెండు లక్షల లాభం వస్తోందని ఆమె తెలిపారు. ఇతర జిల్లాల మహిళ సంఘాలను అక్కడికి తీసుకెళ్లి చూపించాలని కలెక్టర్లకు సీఎం సూచించారు.

చీరల డిజైన్లు, సైజులు బాగున్నాయని రాజన్న సిరిసిల్ల మహిళ సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య సీఎంకు చెప్పారు.

తమకూ ఒక యునిఫాం వచ్చిందని ఈ చీరల ద్వారా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రత్యేక గుర్తింపు కనిపిస్తుందని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీదేవి సంతోషం వ్యక్తం చేశారు.

**కోటీశ్వరులను చేయడమే మా లక్ష్యం :**

ఇందిరాగాంధీ చేసిన అభివృద్ధి బాటలో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దేశ ప్రగతి, పేదల అభ్యున్నతి కోసం ప్రాణాలర్పించిన మహనీయురాలు ఇందిరాగాంధీ అని ఆయన కొనియాడారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని ఆమెను సీఎం స్మరించుకున్నారు. ఆమె ప్రాణాలకు ముప్పు ఉందని తెలిసినా దేశ సమగ్రత, సమైక్యత కోసం కఠిన నిర్ణయాలు తీసుకున్నారని వెల్లడించారు. ఇందిరమ్మ పాలనే ఆదర్శంగా రాష్ట్ర సర్కార్ పేదల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తోందని ఆయన స్పష్టం చేశారు.

## నేను చిన్నప్పుడే తమిళం నేర్చుకుని ఉండాల్సింది : కోయంబత్తూరులో ప్రధాని మోదీ

రూ.4 లక్షల కోట్లకు పైగా నేరుగా రైతులకు అందించాం" అని వెల్లడించారు. వస్త్ర పరిశ్రమకు పేరుగాంచిన కోయంబత్తూరు, ఇప్పుడు ప్రకృతి వ్యవసాయంలో నాయకత్వ స్థానంలో నిలవడం గర్వకారణమని ప్రధాని ప్రశంసించారు. అనంతరం, సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శనను సందర్శించి, రైతులతో ముచ్చటించారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం ద్వారా ఈ ఏడాది రైతులకు రూ.10,000 కోట్ల ప్రయోజనం చేకూరిందని, పశు పోషకులు, మత్స్యకారులు కూడా లబ్ధి పొందుతున్నారని తెలిపారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో సాంకేతిక సమావేశాలు, ప్రదర్శనలు ఉంటాయి.

ప్రకృతి వ్యవసాయంలో భారత్ ప్రపంచానికి హబ్‌గా మారుతుందని ప్రధాని నరేంద్ర మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఇది స్వదేశీ విధానమని, సంప్రదాయంగా వస్తోందని మోదీ వివరించారు. రైతులు ఏడాదికి ఒక ఎకరం చొప్పున క్రమంగా ప్రకృతి వ్యవసాయం వైపు మారాలని పిలుపునిచ్చారు. అలాగే రైతులు చేతులెత్తి తమ టవల్‌ను ఊపుడం చూస్తే బిహార్ గాలులు తన కంటే ముందే తమిళనాడులో వీచినట్లుగా ఉందని అన్నారు. తమిళనాడులోని కోయంబత్తూర్‌లో పర్యటించిన ప్రధాని మోదీ, పీఎం- కిసాన్ 21వ విడత నిధులను విడుదల చేశారు. దీంతో దేశవ్యాప్తంగా రైతుల ఖాతాల్లో పీఎం కిసాన్ నిధులు జమకానున్నాయి. 'వాతావరణ మార్పులు, నేల సారం సమస్యలకు ప్రకృతి వ్యవసాయం, పంటల మార్పిడే పరిష్కారం. అధిక రసాయనాలు, పురుగుమందుల వాడకంతో నేలసారం బాగా దెబ్బతింటోంది. మిల్లెట్స్ సూపర్ ఫుడ్. వాటిని రైతులు సాగు చేయాలి. గత 11 ఏళ్లలో వ్యవసాయ రంగంలో భారీగా మార్పులు జరిగాయి. వ్యవసాయ ఎగుమతులు దాదాపు రెండింతలయ్యాయి. వ్యవసాయాన్ని ఆధునికత దిశగా తీసుకెళ్లేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. రైతులకు సహాయం చేయడానికి అన్ని మార్గాలను విస్తృతంగా ప్రారంభించింది.

రాబోవు సంవత్సరాల్లో భారత వ్యవసాయ రంగంలో అనేక భారీ మార్పులను చూడనున్నాం. ప్రకృతి వ్యవసాయానికి అంతర్జాతీయ హబ్‌గా మారే దిశలో భారత్ పయనిస్తోంది. మన జీవవైవిధ్యం కొత్త రూపు సంతరించుకుంటోంది. దేశ యువత వ్యవసాయాన్ని ఆధునికమైన, విస్తృతి కలిగిన అవకాశంగా చూస్తున్నారు. దీనివల్ల దేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింతగా బలపడుతుంది.' అని ప్రధాని మోదీ అన్నారు. దక్షిణ భారత సహజ వ్యవసాయ సమ్మిట్‌ను అద్భుతంగా నిర్వహించినందుకు తమిళనాడు రైతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు ప్రధాని మోదీ. 'ప్రదర్శనను చూశా. అనేక మంది రైతులతో మాట్లాడే అవకాశం వచ్చింది. మెకానికల్ ఇంజినీరింగ్, పిహెచ్‌డీ పూర్తి చేసి వ్యవసాయం చేస్తున్నవారు, నాసా నుంచి బయటకు వచ్చి వ్యవసాయం చేస్తున్నవార. అందరూ యువతను శిక్షణ ఇస్తున్నారు. ఈ కార్యక్రమానికి రాలేకపోయి ఉంటే నా జీవితంలో చాలా విషయాలు కోల్పోయే ఉంటాను. ఇక్కడికివచ్చి ఎంతో నేర్చుకున్నాను. తమిళనాడు రైతుల ధైర్యానికి, మార్పును స్వీకరించే శక్తికి సెల్యూట్ చేస్తున్నా' అని ప్రధాని మోదీ అన్నారు.

అంతకుముందు కోయంబత్తూర్‌లో పర్యటించిన ప్రధాని మోదీ తొలుత రోడ్ షో నిర్వహించారు. అనంతరం దక్షిణ భారతదేశ ప్రకృతి వ్యవసాయ సదస్సును ఆయన ప్రారంభించారు. సదస్సులో స్టాళ్లను పరిశీలించిన మోదీ, రైతులు తయారు చేసిన వివిధ ఉత్పత్తులు, పండించిన పంటలను పరిశీలించారు. స్థానిక రైతులతో మాట్లాడిన ఆయన ప్రకృతి వ్యవసాయం గురించి ఆరా తీశారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో పీఎం కిసాన్ 21వ ఇన్‌స్టాల్‌మెంట్ నిధులను ప్రధాని విడుదల చేశారు.

2019 ఫిబ్రవరి 24న పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం ప్రారంభమైంది. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా కోట్లాది రైతులకు లబ్ధి చేకూరుతోంది. ఇప్పటి వరకు 20 విడతల్లో నిధులు విడుదలయ్యాయి. రూ.3.70 లక్షల కోట్లకు పైగా నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశారు. భూమి వివరాలు %ాపీ-ఖ×ూాచీ% పోర్టల్‌లో నమోదై ఉండి, బ్యాంకు ఖాతా ఆధార్‌తో లింక్ అయి ఉన్న రైతులకు ఈ పథకం ప్రయోజనాలు అందుతున్నాయి.

## హైదరాబాద్‌కు కేంద్ర మంత్రి శుభవార్త

**హైదరాబాద్ :** భాగ్యనగర మెట్రో రైల్ విస్తరణ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం ఖర్చును భరించుకోవాలని యోచిస్తున్నట్టు కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తెలిపారు. హైదరాబాద్‌లో అదనంగా 160 కిలోమీటర్ల మేర మెట్రో లైన్లను నిర్మించేందుకు తెలంగాణ ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు అందినట్లు ఆయన వెల్లడించారు. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన దక్షిణాది రాష్ట్రాల పట్టణాభివృద్ధి మంత్రులు, అధికారుల ప్రాంతీయ సదస్సులో ఆయన మాట్లాడారు.

ఈ సమావేశానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం తెలంగాణ ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ తో కలిసి ఖట్టర్ విలేకరులతో మాట్లాడారు. "మెట్రో విస్తరణ ప్రతిపాదనల సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నాం. ఏ లైన్లకు ఆమోదం తెలపాలనే దానిపై మార్చి నాటికి కేంద్రం నిర్ణయం తీసుకుంటుంది" అని ఖట్టర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం ఎల్ అండ్ టీ భాగస్వామ్యంతో ఉన్న హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం టేకోవర్ చేసేందుకు ప్రాథమికంగా అంగీకారానికి వచ్చిన నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో మెట్రోను విస్తరించడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన అన్నారు.

**విశాఖ, విజయవాడ మెట్రోలు, అమరావతి అభివృద్ధి**

ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో కూడా మెట్రో ప్రాజెక్టులకు డిమాండ్ ఉందని మనోహర్ లాల్ ఖట్టర్ తెలిపారు. ఆ ప్రతిపాదనలను కూడా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు. అమరావతిని ప్రధాన నగరంగా అభివృద్ధి చేసే ఆలోచన కూడా కేంద్రానికి ఉందని, ప్రస్తుత ప్రణాళికల ఆధారంగా అవసరమైన నిధులు అందిస్తామని హామీ ఇచ్చారు.

**మూసీ ప్రక్షాళనకు కేంద్రం చేయూత**

మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదనలపైనా ఖట్టర్ మాట్లాడారు.

"మొదటి దశలో 9 కిలోమీటర్ల మేర రివర్‌ఫ్రంట్ అభివృద్ధి చేస్తాం. నీటి నాణ్యతను పర్యవేక్షించేందుకు ప్రతి 5 కిలోమీటర్లకు ఒక మురుగునీటి శుద్ధి కేంద్రం (ఎస్‌టీపీ) ఏర్పాటుకు ఆమోదం తెలిపాం. మూసీ ప్రక్షాళన కు అమృత్ పథకం, అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) ద్వారా నిధులు సమకూరుస్తాం" అని వివరించారు. ఇదే సమయంలో, పట్టణాభివృద్ధికి కేటాయించిన నిధులను రాష్ట్రాలు సక్రమంగా ఎందుకు వినియోగించుకోవడం లేదని అధికారులను ప్రశ్నించారు.


ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మూసీ నది నీటి నాణ్యతను పరీక్షించేందుకు ఒక టెస్టింగ్ ల్యాబొరేటరీకి ఆమోదం లభించిందని, హైదరాబాద్ మెట్రోకు 50:50 వాటా పద్ధతిపై చర్చలు జరిగాయని ధ్రువీకరించారు.

## ఒకరిని అరెస్ట్ చేసినంత మాత్రాన ఆగదు... ఒకడు పోతే మరొకడు వస్తాడు: సీవీ ఆనంద్

చేశారు. ఒకరిని అరెస్ట్ చేసినంత మాత్రాన సైబర్ నేరాలు లేదా పైరసీ పూర్తిగా ఆగిపోతాయని అనుకోవడం అసాధ్యమని ఆయన స్పష్టం చేశారు. ఐబొమ్మ నిర్వాహకుడు సుమారు 50 లక్షల మంది యూజర్ల డేటాను డార్క్ వెబ్‌లో అమ్మినట్లు తేలడంతో ఆ సైట్‌ను సందర్శించిన వారిలో ఆందోళన నెలకొంది. ఈ క్రమంలో సీవీ ఆనంద్ స్పందిస్తూ.. "హ్యాకర్లు, హ్యాకింగ్ అనేవి నిరంతరం కొనసాగుతూనే ఉంటాయి. ఒకడు పోతే మరొకడు వస్తాడు, వాడు కూడా మరింత అధునాతన టెక్నాలజీతో నేరాలకు పాల్పడతాడు" అని పేర్కొన్నారు. పెద్ద దొంగల ముఠాలను పట్టుకున్నంత మాత్రాన దొంగతనాలు, మోసాలు ఆగిపోయాయా? అని ఆయన ప్రశ్నించారు. మనిషి ఉన్నంతకాలం ఇలాంటి నేరాలు జరుగుతూనే ఉంటాయని తెలిపారు. సైబర్ నేరాలు పెరగడానికి సులభంగా డబ్బు సంపాదించాలనే కోరికే మూలకారణమని సీవీ ఆనంద్ విశ్లేషించారు. ఇలాంటి నేరాల నుంచి మనల్ని మనం కాపాడుకోవడానికి నివారణ ఒక్కటే మార్గమని హితవు పలికారు. ప్రజలు తమ సైబర్ స్పేస్, ఆన్‌లైన్ ఖాతాల భద్రత విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. "జీవితంలో ఏదీ ఉచితంగా రాదు" అంటూ ప్రముఖ దర్శకుడు రాజమౌళి చెప్పిన మాటే నిజమని ఆయన పునరుద్ఘాటించారు.

## ఉదయ్‌పుర్‌కు రానున్న డొనాల్డ్ ట్రంప్ జూనియర్- డెస్టినేషన్ వెడ్డింగ్ కోసం!

రాజస్థాన్‌లోని ఉదయ్‌పుర్ మరో డెస్టినేషన్ వెడ్డింగ్‌కు సిద్ధమవుతోంది. అమెరికన్ బిలియనీర్, వ్యాపారవేత్త కుమారుడి వివాహం నవంబర్ 21, 22వ తేదీల్లో ఉదయపుర్‌లో జరగనుంది. ఈ వివాహానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమారుడు డొనాల్డ్ ట్రంప్ జూనియర్ సహా అనేక మంది వ్యాపారవేత్తలు, వీఐపీలు హాజరు కానున్నారు.ఓ ప్రముఖ అమెరికన్ వ్యాపారవేత్త కుమారుడికి ఎలిజబెత్ అనే యువతితో ఉదయ్‌పుర్‌లో డెస్టినేషన్ వెడ్డింగ్ జరగనుంది. ఈ గ్రాండ్ వెడ్డింగ్‌లో అత్యంత ముఖ్యమైన అంశం ఏమిటంటే, యూఎస్ అధ్యక్షుడు ట్రంప్ కుమారుడు డొనాల్డ్ ట్రంప్ జూనియర్ తన కుటుంబంతో కలిసి మొదటిసారి ఉదయ్‌పుర్‌కు వస్తున్నారు. ఈ డెస్టినేషన్ వెడ్డింగ్‌కు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ వ్యాపారవేత్తలు, వీఐపీలు హాజరవుతారు. వ్యాపారవేత్త కుమారుడు ప్రధాన వివాహ కార్యక్రమాలు నవంబర్ 21, 22 తేదీల్లో జరగనున్నాయి. అందుకోసం సిటీ ప్యాలెస్‌లోని జగ్‌మందిర్ ప్యాలెస్, మనక్ చౌక్ లను అందంగా ముస్తాబు చేస్తున్నారు.అమెరికా అధ్యక్షుడి కుమారుడు ట్రంప్ జూనియర్ పిచోలా సరస్సు నడిబొడ్డున ఉన్న అద్భుతమైన లీలా ప్యాలెస్‌లో బస చేస్తారు. ఆయన భద్రత కోసం యూఎస్ సీక్రెట్ సర్వీస్‌కు చెందిన ఒక బృందం ఇప్పటికే ఉదయ్ పుర్‌కు చేరుకుంది. అలాగే రాబోయే రెండు రోజుల్లో డజన్ల కొద్దీ చార్టర్డ్ విమానాలు దబోక్ విమానాశ్రయంలో ల్యాండ్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. దీంతో ఎయిర్ పోర్టులో భద్రతను పెంచారు. విమాన రాకపోకలను నిశితంగా పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు, ట్రంప్ కుమారుడి రాక గురించి తమకు తెలిసిందని ఉదయ్‌పుర్ పోలీసు సూపరింటెండెంట్ యోగేశ్ గోయల్ తెలిపారు.మరోవైపు, ఉదయపుర్‌కు ఆనుకుని ఉన్న రణక్‌పుర్ కూడా ఒక హై ప్రొఫైల్ వివాహానికి ఆతిథ్యం ఇవ్వనుంది. నవంబర్ 22న సిక్కిం గవర్నర్ ఓం ప్రకాశ్ మాథుర్ మనవరాలు



వివాహం రణక్‌పుర్‌లోని హెూటల్ లాల్‌బాగ్‌లో జరగనుంది. ఈ వేడుకకు బీజేపీ అగ్రనేత, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, సిక్కిం ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్ తమాంగ్, కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ సహా పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, ఎంపీలు హాజరవుతారు.దేవుతాని ఏకాదశి వచ్చిన తర్వాత ఉదయ్ పుర్‌లో పెళ్లిళ్ల సీజన్ ప్రారంభమైంది. నవంబర్ 7, 8 తేదీల్లో సిటీ ప్యాలెస్, ఉదయ విలాస్‌లో రెండు రాజ వివాహాలు జరిగాయి. 2025 నవంబరు నుంచి 2026 ఫిబ్రవరి వరకు నగరంలో 575కి పైగా డెస్టినేషన్ వెడ్డింగ్‌లు జరగనున్నాయి. ఇది స్థానిక ఆర్థిక వ్యవస్థకు బలోపేతం చేస్తుంది.డెస్టినేషన్ వెడ్డింగ్స్‌కు కేరాఫ్ అడ్రస్ గా ఉదయ్‌పుర్‌రాజస్థాన్‌లోని ఉదయ్‌పుర్ డెస్టినేషన్ వెడ్డింగ్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. అక్కడి విలాసవంతమైన భవంతులు, రాజసం ఉట్టిపడే కోటలు పెళ్లి వేడుకలకు వేదికలుగా మారుతున్నాయి. అక్కడి సంస్కృతి, ప్రకృతి అందాలు ఉదయ్‌పుర్ ఖ్యాతిని మరింత పెంచేశాయి. అందమైన సరస్సులు, ఉద్యానవనాలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. అందుకే డెస్టినేషన్ వెడ్డింగ్ అనగానే అందరికీ ఠక్కున గుర్తొచ్చే పేరు ఉదయ్‌పుర్. ప్రతి ఏడాది హాలీవుడ్, బాలీవుడ్, రాజకీయ రంగానికి చెందిన ఎక్కువ మంది ప్రముఖులు వివాహానికి ముందు ఫొటో షూట్‌లు, డెస్టినేషన్ వెడ్డింగ్‌ల కోసం ఉదయ్‌పుర్‌ను ఎంచుకుంటున్నారు. కొన్నాళ్ల క్రితం బాలీవుడ్ నటి పరిణీతి చోప్రా, ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చద్దా పెళ్లి ఇక్కడే జరిగింది. అలాగే వ్యాపార దిగ్గజం ముకేశ్ అంబానీ కుమార్తె ఈషా అంబానీ వివాహానికి ఉదయ్‌పుర్ వేదికైంది. బాలీవుడ్ నటి కంగనా రనౌత్ సోదరుడి పెళ్లిబాజాలు ఇక్కడే మోగాయి.నాగబాబు కుమార్తె పెళ్లి కూడా ఉదయ్ పుర్‌లోనే2004లో బాలీవుడ్ నటి రవీనా టాండన్ ఉదయ్ పుర్‌లోని జగ్‌మందిర్ ప్యాలెస్‌లో పెళ్లి చేసుకున్నారు. అప్పటి నుంచి అందరి దృష్టి ఉదయ్ పుర్‌పై పడింది. తర్వాత పలువురు రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు ఇక్కడ వివాహాలు చేసుకున్నారు.

## ఈసీపై ఆరోపణలు.. రాహుల్ గాంధీకి 272 మంది ప్రముఖుల లేఖ

**ఢిల్లీ :** భారత ప్రజాస్వామ్యం, దాని మూల స్తంభాలపై దాడి జరుగుతోందంటూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి 272 మంది ప్రముఖులు లేఖ రాశారు. ఓట్ల చోరీ జరుగుతోందని కేంద్ర ఎన్నికల సంఘంపై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో ఆయన విధానాలను విమర్శిస్తూ ఈ లేఖ వెలువడింది. ఈ లేఖపై 16 మంది రిటైర్డ్ న్యాయమూర్తులు, 123 మంది మాజీ అధికారులు, 133 మంది మాజీ సైనికాధికారులు, 14 మంది మాజీ రాయబారులు సంతకాలు చేశారు. ప్రజాస్వామ్యం, దాని పునాదులపై దాడి జరుగుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సొంత రాజకీయ ప్రయోజనాల కోసం నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు. మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని రాహుల్ గాంధీ ఆరోపించారని గుర్తు చేశారు. ఆధారాలు లేని ఆరోపణలు చేయడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులను బెదిరిస్తున్నారని వారు ఆరోపించారు. అయితే, ఈ విషయంపై రాహుల్ గాంధీపై ఎలాంటి అధికారిక ఫిర్యాదు నమోదు కాలేదని తెలిపారు. ప్రతిపక్ష నాయకుడు ఎన్నికల కమిషన్‌పై పదేపదే దాడి చేస్తూ, ఓట్ల చోరీకి సంబంధించి తన వద్ద అణుబాంబు లాంటి ఆధారాలు ఉన్నాయని చెబుతూ నమ్మశక్యం కాని, అభ్యంతరకర భాషను ఉపయోగిస్తున్నారని వారు విమర్శించారు. ఈసీలో కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు ఎవరినీ వదిలిపెట్టబోమని బెదిరింపులకు పాల్పడటం సరికాదని వారు ఆ లేఖలో పేర్కొన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను విమర్శించడాన్ని వారు ఖండించారు. ఎస్ఐఆర్‌పై ఈసీ ఇప్పటికే వివరణ ఇచ్చిందని, సుప్రీంకోర్టు కూడా దీనిపై మార్గదర్శకాలు జారీ చేసిందని వారు గుర్తు చేశారు. ఈ ప్రక్రియలో అనర్హులను తొలగించి, కొత్తగా అర్హత కలిగిన ఓటర్లను చేర్చడం మాత్రమే జరుగుతుందని వారు స్పష్టం చేశారు.

ఎన్నికల ఫలితాలు అనుకూలంగా వస్తే రాహుల్ గాంధీ ఈసీపై ఆరోపణలు చేయడం లేదని, వ్యతిరేకంగా వస్తే మాత్రం ఈసీని విలన్‌గా చిత్రీకరిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు రాజ్యాంగ ప్రక్రియను గౌరవించాలని, నిరాధారమైన ఆరోపణలు చేయడం మానుకుని, విధానపరమైన ప్రకటనలతో పోటీ పడాలని వారు ఆ లేఖలో సూచించారు.

## మహిళా ఉగ్రవాదుల దళంతో ఇండియాపై దాడికి జైషే ప్లాన్..

పాకిస్థాన్‌కు చెందిన జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ భారత్‌పై మరోసారి విరుచుకుపడేందుకు సిద్ధమవుతోంది. దేశంలో మరో ఆత్మాహుతి (ఫిదాయీన్) దాడికి ప్రణాళికలు రచిస్తోందని, ఇందుకోసం ఒక ప్రత్యేక బృందాన్ని సిద్ధం చేస్తున్నట్లు నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఉగ్రవాద కార్యకలాపాల కోసం జైషే సంస్థ డిజిటల్ మార్గాల్లో నిధులు సేకరిస్తున్నట్లు తెలిసింది. ఇటీవల ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన కారు బాంబు పేలుడు ఘటన దర్యాప్తులో ఈ సంచలన విషయాలు బయటపడ్డాయి. జైషే నాయకులు 'సదాపే' అనే పాకిస్థానీ యాప్‌తో పాటు ఇతర డిజిటల్ పద్ధతుల్లో విరాళాలు సేకరించాలని పిలుపునిచ్చినట్లు ఆధారాలు లభించాయి. అంతేకాదు, ఈసారి మహిళా ఉగ్రవాదులతో దాడి చేయించేందుకు కూడా కుట్ర పన్నుతున్నట్లు నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. జైషే సంస్థకు ఇప్పటికే 'జమాత్ ఉల్-మునినత్' పేరుతో ఒక మహిళా విభాగం ఉంది. దీనికి జైషే చీఫ్ మసూద్ అజార్ సోదరి సాదియా నేతృత్వం వహిస్తోంది. ఎర్రకోట పేలుళ్ల కేసులో ప్రధాన నిందితురాలిగా ఉన్న డాక్టర్ షహీనా సయీద్ ('మేడమ్ సర్జన్') కూడా ఈ మహిళా విభాగానికి చెందిన సభ్యురాలే అని అధికారులు భావిస్తున్నారు.

ఉగ్రవాదులకు ఒక 'వింటర్ కిట్' అందించడానికి సుమారు 20,000 పాకిస్థానీ రూపాయలు (భారత కరెన్సీలో దాదాపు రూ. 6,400) విరాళంగా ఇవ్వాలని జైషే కోరుతోంది. ఈ కిట్‌లో బూట్లు, ఉన్ని సాక్సులు, టెంట్ వంటి వస్తువులు ఉంటాయి. ఇలా విరాళాలు ఇచ్చేవారిని కూడా 'జిహాదీ'లుగా పరిగణిస్తామని ప్రచారం చేస్తోంది. నవంబర్ 10న ఎర్రకోట వద్ద జరిగిన పేలుడులో 15 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాది డాక్టర్ ఉమర్ మహమ్మద్, ఆత్మాహుతి దాడిని సమర్థిస్తూ తీసుకున్న వీడియో ఒకటి ఇటీవల బయటకు వచ్చింది.

## సౌదీ మృతుల కుటుంబ సభ్యుల కోసం ప్రత్యేక విమానం ఏర్పాటు చేయాలి: కవిత

**హైదరాబాద్ :** సౌదీ అరేబియాలో జరిగిన దురదృష్టకర ఘటనలో మరణించిన వారి కుటుంబాలను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈరోజు పరామర్శించారు. హైదరాబాద్ జిర్రా నటరాజ్ నగర్‌లోని బాధితుల ఇళ్లకు వెళ్లి, కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కష్టకాలంలో వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.దఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, సౌదీ ఘటన అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణమే స్పందించి, బాధితుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. మృతుల కుటుంబ సభ్యులు సౌదీ అరేబియాకు వెళ్లాల్సిన అవసరం ఉన్నందున, వారి కోసం ప్రభుత్వం ప్రత్యేక విమానాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. అంతేకాకుండా, ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన ఎక్స్‌గ్రేషియా సహాయాన్ని వీలైనంత త్వరగా బాధితుల కుటుంబాలకు అందజేయాలని కవిత విజ్ఞప్తి చేశారు. బాధితులకు అవసరమైన సహాయం అందించడంలో ఎలాంటి జాప్యం జరగకూడదని ఆమె అన్నారు.

## షేక్ హసీనా అప్పగింతకు భారత్ విముఖత... బంగ్లాదేశ్ కీలక నిర్ణయం

**బంగ్లాదేశ్ :** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను అప్పగించాలని బంగ్లాదేశ్ ఇంటర్‌పోల్‌ను ఆశ్రయించాలని భావిస్తోంది. మానవత్వం మరిచి తీవ్ర నేరాలకు పాల్పడ్డారన్న కేసులో షేక్ హసీనాకు బంగ్లాదేశ్ అంతర్జాతీయ క్రైమ్ ట్రైబ్యునల్ మరణశిక్ష విధించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఆమెను తమకు అప్పగించాలని యూనస్ ప్రభుత్వం కోరుతున్నప్పటికీ భారత్ విముఖత చూపిస్తోంది. ఈ మేరకు బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ చర్యలు తీసుకుంటున్నట్లు వార్తలు వస్తున్నాయి.గత సంవత్సరం దేశం విడిచిన షేక్ హసీనా, మాజీ హెూంమంత్రి అసదుజ్జమాన్ ఖాన్‌లపై రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయాల్సిందిగా ఇంటర్‌పోల్‌ను అభ్యర్థించడానికి బంగ్లాదేశ్ ప్రాసిక్యూటర్ గాజీ తమీమ్ సన్నాహాలు చేస్తున్నారని బంగ్లాదేశ్ దినపత్రిక 'ది ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్' నివేదించింది. పరారీలో ఉన్న ఇద్దరు నిందితులపై రెడ్ నోటీసులు జారీ చేయాలని కోరుతూ ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ ఇదివరకే ఇంటర్‌పోల్‌కు అరెస్టు వారెంటుతో పాటు దరఖాస్తు సమర్పించినట్లు బంగ్లాదేశ్ మీడియాలో వార్తలు వచ్చాయి. గత సంవత్సరం జరిగిన రిజర్వేషన్ల ఆందోళనలు హింసాత్మకంగా మారిన నేపథ్యంలో షేక్ హసీనా బంగ్లాదేశ్ నుంచి వచ్చి ఢిల్లీలో గుర్తు తెలియని ప్రాంతంలో ఉంటున్నట్లు తెలుస్తోంది.

## బీహార్ ఎన్డీయే శాసనసభాపక్ష నేతగా నితీశ్ కుమార్ ఖరారు

సమర్పించనున్నారు. నితీశ్ కుమార్ రేపు పదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉంది. పాట్నాలోని గాంధీ మైదానంలో ఆయన ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరగనుంది. ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 200కు పైగా స్థానాల్లో విజయం సాధించింది. ఎన్డీయే కూటమిలో భాగమైన బీజేపీ 89 స్థానాల్లో, జేడీయూ 85 స్థానాల్లో, ఎల్జేపీ (పాశ్వాన్) 19 స్థానాల్లో గెలుపొందాయి. ప్రతిపక్ష మహాఘట్‌బంధన్ ఈ ఎన్నికల్లో పరాజయం పాలైంది. జేడీయూ 25 స్థానాల్లో గెలుపొంది ప్రతిపక్ష హెూదాను నిలబెట్టుకుంది.

## ఐబొమ్మ రవికి మరో షాక్... పోలీసు కస్టడీకి అనుమతించిన కోర్టు

**హైదరాబాద్ :** ప్రముఖ పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' నిర్వాహకుడు ఇమంది రవికి నాంపల్లి కోర్టులో మరో ఎదురుదెబ్బ తగిలింది. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఈ పైరసీ కేసులో అరెస్ట్ అయిన అతడిని ఐదు రోజుల పాటు పోలీస్ కస్టడీకి అప్పగిస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ కేసులో మరిన్ని వివరాలు రాబట్టేందుకు రవిని వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి, ఐదు రోజుల కస్టడీకి అనుమతినిచ్చారు. దీంతో పోలీసులు రవిని కస్టడీలోకి తీసుకుని విచారించనున్నారు.కొత్త సినిమాలు, ఓటీటీ కంటెంట్‌ను పైరసీ చేస్తూ చిత్ర పరిశ్రమకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాడన్న ఆరోపణలతో ఇమంది రవిని గత శనివారం కూకట్‌పల్లిలో సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఏడేళ్లుగా ఐ బొమ్మతో పాటు బప్పం, ఐ విన్, ఐ రాధ టీవీ వంటి పేర్లతో పలు వెబ్‌సైట్లను నడుపుతున్నట్లు పోలీసులు గుర్తించారు.

# సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

**డబ్ల్యూజేఐ నూతన కార్యవర్గాన్ని**

**సన్మానించిన కేంద్రమంత్రి బండి సంజయ్**

**తొలి సమయం కరీంనగర్, నవంబర్,19:** సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లడంలో జర్నలిస్టుల నిరంతర శ్రమ ప్రశంస నీయమైనదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఇటీవలే ఎన్నికైన బిఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా కరీంనగర్ జిల్లా శాఖ నూతన కార్యవర్గాన్ని ఆయన అభినందించారు. కార్యవర్గ సభ్యులందరినీ శాలువాలతో సత్కరించారు. డబ్ల్యూజేఐ జిల్లా అధ్యక్షుడు దారం జగన్నాథరెడ్డి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ సభ్యులు బుధవారం కేంద్ర మంత్రిని ఆయన నివాస గృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్తంభమైన మీడియా నిజాలను నిర్భయంగా వెలికి తీయాలని, పూర్తి స్వతంత్రతతో పనిచేయాలని అన్నారు. జర్నలిస్టులు సమాజంలో నెలకొన్న సమస్యలను వెలికి తీసి సమాజాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అనంతరం జిల్లా నూతన కార్యవర్గాన్ని కేంద్రమంత్రికి డబ్ల్యూజెఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టి సత్యనారాయణ పరిచయం చేశారు. అధ్యక్షుడు దారం జగన్నాథరెడ్డి, ఉపాధ్యక్షులుగా మొగురం రమేష్, నర్సరీ కేదారి, ప్రధాన కార్యదర్శి గుడాల శ్రీనివాస్ , మహిళ కార్యదర్శి లావణ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శులు రవీందర్, జి రమేష్, సంయుక్త కార్యదర్శి బూర్ల వెంకటేష్, కోశాధికారి చిటుమల్ల మహేందర్



కార్యవర్గ సభ్యులు జి రామకృష్ణ, కంది శ్రీనివాసరెడ్డి, పి సంతోష్ గౌడ్, జాలి నరేష్, కస్తూరి ప్రభాకర్, గంగం రాజు, కే రవీంద్ర చారి, సిహెచ్ వెంకటేష్, కే కుమార్ తదితరులను కేంద్రమంత్రి ఘనంగా సన్మానించారు.

# వివిధ జిల్లాల కలెక్టర్లు, మహిళా సమాఖ్య సభ్యులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్..

**హాజరైన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకాటి శ్రీహరి, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు.**



**తొలి సమయం మహబూబాబాద్ నవంబర్ 19** కలెక్టర్ సమావేశ మందిరం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన వీడియో కన్ఫ రెన్స్ లో జిల్లా నుండి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జిల్లా, మండల సమైక్య సభ్యులు తదితరలతో కలిసి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీని ప్రారంభించుకున్నాం ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయం ఇందులో భాగంగా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలి. నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలి. ఒక పండగ వాతావరణంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాలి. మహిళల ఉన్నతి- తెలంగాణ ప్రగతి కార్యక్రమం పేరుతో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టండి. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడమే కాదు.. వాటికి మహిళలను యజమానులను చేశాం. స్కూల్స్ లో యూనిఫారం కుట్టే కుట్టుపని బాధ్యత మహిళా సంఘాలకే అప్పగించాం ఇందిరమ్మ క్యాంటీన్లు, శిల్పారామంలో 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశాం ఆన్ లైన్ మార్కెట్ కోసం అమెజాన్ తో సంప్రదింపులు చేస్తున్నాం. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. పూర్తి వివరాలతో ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలి గ్రామీణ ప్రాంతాల్లో ఇవాల్టి నుంచి డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుంది. మార్చి 1 నుంచి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుంది కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. వివాదాలకు తావు లేకుండా ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.

# తొర్రూరు ఆర్డీవో కార్యాలయం సామాగ్రి జప్తు కు సంచలన ఆదేశాలిచ్చిన జిల్లా ప్రాధాన న్యాయమూర్తి..

**తొలి సమయం, మహబూబాబాద్ నవంబర్ 18:** భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని జిల్లా కోర్టు ఆదేశించినా, ఆర్డీవో పట్టించుకోకపోవడంతో కోర్టు ఆదేశాల మేరకు ఆర్డిఓ కార్యాలయ సామాగ్రిని జప్తి చేసారు, వివరాలు ఇలా ఉన్నాయి ఎస్సారెస్పీ కెనాల్ లో భూములు కోల్పోయిన తమకు పరిహారం ఇప్పించాలని మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలానికి చెందిన రైతులు సాదు ధర్మారెడ్డి కోరిపెల్లి శ్రీనివాస్ రెడ్డి కోరిపల్లి వెంకన్నలు 2000 నుంచి కోర్టులో న్యాయపోరాటం చేస్తున్నారు.

2004లో మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆ ముగ్గురి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు ఆ ఆదేశాలను సవాలు చేస్తూ ఆర్డీవో హైకోర్టును ఆశ్రయించారు. అయితే జిల్లా కోర్టు ఆదేశాలను వాయిదా వేయడంతో జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి అసంతృప్తిని వ్యక్తం చేస్తూ.. ఆర్డీవో




కార్యాలయంలోని సామాగ్రిని జప్తు చేయాలని ఆదేశాలు ఇచ్చారు దీంతో కోర్టు అధికారుల పర్యవేక్షణలో ఆఫీసు బీరువాలు కుర్చీలు కంప్యూటర్లు ముఖ్య పత్రాలతో సహా పలు సామాగ్రిని స్వాధీనం చేసుకుని బయటకు వెళ్లారు.

# కళ్యాణ లక్ష్మి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన . వనపర్తి శాసనసభ్యుడు తుడిమేగా రెడ్డి

తొలి సమయం పెబ్బేరు నవంబర్ 19 ఈరోజు వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేయడం జరిగిందిఈరోజు పెబ్బేరు మండలానికి సీఎంఆర్ఎఫ్ 6.96.500. పేదలకు హాస్పటల్ ఖర్చు నిమిత్తం ఎమ్మెల్యే మెగా రెడ్డివివిధ గ్రామాలకు. కళ్యాణ లక్ష్మి48.5568 సీఎంఆర్ఎఫ్ చెందిన చెక్కులు పంపిణీ చేయడం జరిగింది పెబ్బేరు అయ్యవారిపల్లి శాఖాపురం రంగాపురం బుడాదిపురం గుమ్మడం.సుగురు.పెంచికలపాడు. జన్నుపల్లి.. తోమాలపల్లి వివిధ గ్రామాలకు వనపర్తి శాసనసభ్యులు వనపర్తి క్యాంపు కార్యాలయంలో చెక్కులు పంపిణీ చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రమోదిని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాసులు గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయవర్ధన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటసాగర్ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ యుగంధర్ రెడ్డి రంజిత్ కుమార్ మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్ బుర్ర మోని రాములుయాదవ్అయ్యవారిపల్లి లక్ష్మణ్ రాజేష్ కుమార్ శివకుమార్ డైరెక్టర్ రాములు



## వనపర్తి ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా ఇందిర గాంధీ జయంతి వేడుకలు. పాల్గొన్న శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు.




తొలి సమయం శ్రీరంగాపూర్ నవంబర్ 19 ఈరోజు వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఘనంగా స్వర్గీయ శ్రీ ఇందిరాగాంధీ జయంతి వేడుకలు. శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు నిర్వహించడం జరిగింది స్వర్గీయ ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులుఅర్పించిన శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు.కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.భారత తొలి మహిళ ప్రధానిగా అమూల్యమైన సేవలందించిన స్వర్గీయ ఇందిరాగాంధీ. మహిళా సాధికారితకోసం ఎంతగానో కృషి చేసిన నాయకురాలు ఇందిరా గాంధీ అని, ఇందిరమ్మ పాలనలో బడుగు బలహీన వర్గాలకు నాడు పోంభూముల పట్టాల నుండి నేటి ఇందిరమ్మ రాజ్యం వరకు.బీదప్రజలకు ఎంతో మేలు జరిగింది, జరుగుతుందని,పేదరిక నిర్మూలన కోసం. అనేక పథకాలను రూపొందించి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన ఉక్కు మహిళ, అని భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ గారి జయంతి సందర్భంగా శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు ఇందిరాగాంధీ గారి చిత్పటానికి నివాళులు అర్పించడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి.మండల ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు.ఈరపాగ కురుమన్న. మండల ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి.జె ఆశన్న,మండల బీసీ సెల్ అధ్యక్షులు రాజాగౌడ్,జిల్లా నాయకులు గంధం రంజిత్ కుమార్. కాంగ్రెస్ నాయకులు శేరుపల్లె మేకల వెంకటయ్య, కంబాలాపూర్ గ్రామ కన్వీనర్ %ణ% మల్లేష్ యాదవ్, మేకల అశోక్,చిన్న గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో. కళ్యాణ లక్ష్మి,సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడిమేఘారెడ్డి.



తొలి సమయం శ్రీరంగాపూర్ నవంబర్ 19 ఈరోజు శ్రీరంగాపూర్ మండలానికి సంబంధించిన లబ్ధిదారులకు. కళ్యాణ లక్ష్మి మరియు సి యం ఆర్ ఎఫ్ చెక్కులు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి. శ్రీరంగాపూర్ మండలంకు చెందిన లబ్ధిదారులకు వనపర్తి శాసనసభ్యులు వనపర్తి క్యాంపు కార్యాలయంలో చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు ఈరపాగ కురుమన్న, మండల ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న,మండల బీసీ సెల్ అధ్యక్షులు రాజాగౌడ్,వెంకటయ్య నాయుడు,కాంగ్రెస్ నాయకులు శేరుపల్లె మేకల వెంకటయ్య, కంబాలాపూర్ గ్రామ కన్వీనర్ %ణ% మల్లేష్ యాదవ్, మేకల అశోక్,చిన్న గోవింద్. మరియు మండల కేంద్రంకు సంబంధించిన లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక వనభోజన కార్యక్రమం..



తొలి సమయం, మహబూబాబాద్ నవంబర్ 19:మహబూబాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీవాసులు ఘనంగా కార్తీక వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించారు, గుండ్రాతి మడుగు దగ్గర మామిడి తోటలో సంప్రదాయ బద్ధంగా ఉసిరి చెట్టు కింద మహిళలందరూ భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమంలో నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో కాలనీకి సంబందించిన కుటుంబ సభ్యులందరు పాల్గొన్నారు. అనంతరం వనభోజనాలకు ఉపక్రమించారు..


## మాజీ ప్రధాని భారత తొలి మహిళ ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



తొలి సమయం రాయపర్తి నవంబర్ 19రాయపర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని మరియు భారత తొలి మహిళ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా రాయపర్తి టౌన్ అధ్యక్షులు మచ్చ రమేష్ రాయపర్తి టౌన్ మైనార్టీ నాయకులు షేక్ రఫీక్ మండల ఉపాధ్యక్షులు భూక్య సమ్మయ్య నాయక్ ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో మహిళ నాయకురాలు వనజారాణి ఎండి ఫెరోజ్ రామా నాయక్ ఎండి గౌస్ ఖాన్ నరసింహమూర్తి మైనార్టీ మండల అధ్యక్షులు అఫ్రోజ్ ఖాన్ చెవ్వ కాశినాదం కమలాకర్ తదితరులు పాల్గొన్నారు

దిన పత్రిక
తొలి సమయం
గురువారం 20 నవంబర్ 2025

## రంగసముద్రం రిజర్వాయర్ లో భారీ కొండచిలువ పట్టివేత



తొలి సమయం శ్రీరంగాపూర్ నవంబర్ 19 శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని రంగసముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లో మత్స్యకారులు వలలకు ఒక భారీ కొండచిలువ చిక్కుకు పొంది యువకులు సాగర్ స్నేక్ సొసైటీకి సమాచారం ఇవ్వగా వారు కొండచిలువను రక్షించారు రిజర్వాయర్లో నిరంతరం నీరు ఉండడం వల్ల పెద్ద పాములు చేరుతాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సొసైటీ సభ్యులు సూచించారు.

## మాజీ భారతదేశ ప్రధానమంత్రి ఇందిరా ప్రియదర్శిని గాంధీ జయంతి వేడుకలో పాల్గొన్నకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్





తొలి సమయం, వనపర్తి, నవంబర్ 19 జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు ఈరోజు వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ గారి విగ్రహానికి పూలమాలవేసి వారి జయంతి కార్యక్రమంను నిర్వహించడం జరిగింది.జిల్లెల చిన్నారెడ్డి గారు మాట్లాడుతూ ఇందిరా గాంధీ గారు 19 నవంబర్ 1917 సంవత్సరంలో జన్మించారు, ఆమె భారతదేశం మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా ఎన్నో గొప్ప పనులు చేయడం జరిగింది.ఇందిరాగాంధీ గారు భారత దేశానికి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలు ప్రజలకు చేరే విధంగా ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగింది. ఆమె చేసిన సంస్కరణలు ఇప్పుడు భారతదేశనికి ఇపుడు ఆర్థిక పురోగతికి దోహదం చేస్తున్నాయి అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పిసిసి జనరల్ సెక్రటరీ నందిమల యాదయ్య, స్టేట్ మైనార్టీ సెక్రటరీ కమ్మర్ మియా, ప్రభుత్వ న్యాయవాది కిరణ్ కుమార్, వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్, వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సమద్, మైనారిటీ నాయకులు అక్తర్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎండీ. బాబా, పెద్దమందడి మండల అధ్యక్షులు పెంటన్న యాదవ్, సీనియర్ నాయకులు సహదేవ్ యాదవ్, హనీస్, కోళ్ల వెంకటేష్, కమ్మర్ రెహమాన్, అసెంబ్లీ సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ గడ్డం వినోద్ యాదవ్, జానంపేట నాగరాజు, సురేష్ గౌడ్, గంధం లక్ష్మయ్య, పెద్ద కోటయ్య, మన్నెం యాదవ్, పెబ్బేరు సహదేవుడు, షేక్ ఇర్ఫాన్, మణిగిల్ల బాలరాజు, అంజిరెడ్డి, రవి, సందీప్, అసిఫ్, రాంబాబు, రాజేష్, చిట్టెమ్మ, ఇర్షాద్, పిట్టల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### వనపర్తి ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా ఇందిర గాంధీ జయంతి వేడుకలు.



తొలి సమయం, వనపర్తి, నవంబర్ 19వనపర్తి క్యాంపు కార్యాలయం లో పాల్గొన్న శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు. ఈరోజు వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఘనంగా స్వర్గీయ శ్రీ ఇందిరాగాంధీ జయంతి వేడుకలు శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు నిర్వహించడం జరిగింది స్వర్గీయ ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు.కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... భారత తొలి మహిళ ప్రధాని గా అమూల్యమైన సేవలందించిన స్వర్గీయ ఇందిరాగాంధీ మహిళా సాధికారితకోసం ఎంతగానో కృషి చేసిన నాయకురాలు ఇందిరా గాంధీ అని, ఇందిరమ్మ పాలనలో బడుగు బలహీన వర్గాలకు నాడు పోడుభూముల పట్టాల నుండి నేటి ఇందిరమ్మ రాజ్యం వరకు బీదప్రజలకు ఎంతో మేలు జరిగింది, జరుగుతుందనిపేదరిక నిర్మూలన కోసం అనేక పథకాలను రూపొందించి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన ఉక్కు మహిళ, అని భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ గారి జయంతి సందర్భంగా శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు ఇందిరాగాంధీ గారి చిత్పటానికి నివాళులు అర్పించడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు ఈరపాగ కురుమన్న మండల ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న, మండల బీసీ సెల్ అధ్యక్షులు రాజాగౌడ్,జిల్లా నాయకులు గంధం రంజిత్ కుమార్, కాంగ్రెస్ నాయకులు శేరుపల్లె మేకల వెంకటయ్య, కంబాలాపూర్ గ్రామ కన్వీనర్ %ణ% మల్లేష్ యాదవ్, మేకల అశోక్,చిన్న గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాచాల జన్మదిన వేడుకలు

### భారీగా హాజరైన అభిమానులు

### విజయవంతమైన రక్తదాన శిబిరం









తొలి సమయం పెబ్బేరు నవంబర్ 19 పెబ్బేరు మండలంలో బిసి పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు.బుదవారం రాచాల జన్మదినాన్ని పురస్కరించుకుని పెబ్బేరు పట్టణంలోని సాయిరాం ఫంక్షన్ హాలులో నిస్వార్ధ ఆర్గనైజేషన్ మరియు రాచాల యుగంధర్ బీసీ పొలిటికల్ జెఎసి సంయుక్తంగా మెగా రక్తదానశిబిరాన్నినిర్వహించారు.రక్తదాన శిబిరంలో రాచాల అభిమానులు యువకులు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా పాల్గొని 114 యూనిట్లు రక్తదానం చేశారు.జిల్లా వ్యాప్తంగా యువత మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి రాచాల యుగందర్ గౌడ్ గారికి శాలువాలతో సన్మానించి పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ.సందర్భంగా అభిమానులను ఉద్దేశించిరాచాలమాట్లాడుతూ బిసి పొలిటికల్ జెఎసి సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని, భావితరాల భవిష్యత్ కోసం అనునిత్యం కృషి చేస్తానన్నారు.పేద ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగినా రాకెట్ స్పీడుతో వాలిపోతానని, సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలను చైతన్యం చేయడమే తన లక్ష్యమన్నారు. అన్యాయం ఎక్కడ జరిగినా అక్కడ నిలబడి పోరాటం చేసి సమస్యను పరిష్కరించే విధంగాకృషిచేస్తున్నామన్నారు.ప్రజల మద్దతుతో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని ఏదో ఒక నియోజకవర్గంనుంచిఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు మరింత సేవ చేస్తామని స్పష్టం చేశారు.స్వచ్ఛందంగా వేలాదిగా తరలివచ్చితననుఆశీర్వదించినఅభిమానులకు,శ్రేయోభిలాష ులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం నిస్వార్ధ ఆర్గనైజేషన్ సిబ్బందిని నిర్వాహకులు సన్మానించారు.
అంతకుముందు ఆయన స్వగ్రామం వడ్డెవాట గ్రామంలో తల్లి నాగేంద్రమ్మ ఆశీర్వాదం తీసుకుని అనంతరం బీచుపల్లి ఆంజనేయస్వామిని దర్శించుకుని అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నిస్వార్ధ ఆర్గనైజేషన్ సిబ్బందితో పాటు నిర్వాహకులు వివి గౌడ్, రాఘవేందర్, దేవర శివ, అంజన్న యాదవ్,మహేందర్ నాయుడు, ధర్మేంద్ర సాగర్, బత్తుల జితేందర్ , సూగూరు రాజశేఖర్,సితారవెంకటేశ్వర్లు, శ్రీనివాస్ గౌడ్,రంగస్వామి వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకర్లు, అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లా లక్ష్యాలను సాధించాలి,

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్







తొలి సమయం, మహబూబాబాద్ నవంబర్ 19:బ్యాంకర్లు జిల్లా అధికారులు సమన్వయంతో కలిసి పనిచేసి జిల్లా లక్ష్యాలను సాధించాలని,రుణాల పంపిణీలో నిర్దేశిత పూర్తి స్థాయిలో పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని, కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు. పంట, హార్టికల్చర్, సెరికల్చర్, ముద్ర, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్, పీఎంఈజీపి, స్వయం సహాయక బృందాల లింకేజ్, పీఎం స్వనిధి, తదితర రుణాలు పంపిణీకి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు,కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ త్రైమాసిక సమావేశం జరిగింది, జిల్లా లక్ష్యాలు, సాధించిన ప్రగతి, వచ్చే రానున్న సీజన్ లో రైతాంగానికి అందించాల్సిన పంట రుణాలు తదితర అంశాలపై ఆయా బ్యాంకుల వారీగా కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో ఇప్పటివరకు క్రాఫ్ లోన్స్ 43,91 శాతం, అగ్రికల్చర్ టర్మ్ లోన్స్ 57.96 శాతం, స్వయం సహాయక సంఘాల రుణాలు 47.99 శాతం లక్ష్యాలను పీఎం స్వనిది 99.53 శాతం పూర్తి చేశారన్నారు,పూర్తి స్థాయిలో పంట రుణాల లక్ష్యాన్ని సాధించేందుకు బ్యాంకర్లు చొరవ చూపాలని, రుణ పంపిణీ లక్ష్యాన్ని అధిగమించాలని అన్నారు. ఆయా రంగాల్లో పలు బ్యాంకులు లక్ష్యానికి అనుగుణంగా రుణాలు అందిస్తుండగా, మరికొన్ని బ్యాంకులు వెనుకంజలో ఉండిపోతున్నాయని అన్నారు. క్రమం తప్పకుండా సమీక్ష జరుపుతూ, వంద శాతం లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు బ్యాంకింగ్ సేవలను సమర్ధవంతంగా అందించాలని అన్నారు. వ్యవసాయ శాఖతో పాటు ఇతర పశు సంవర్ధక, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ తదితర శాఖలతో సమన్వయము చేసుకుని ప్రభుత్వ పథకాల కింద ఎంపికైన లబ్దిదారులకు సకాలంలో రుణాలు అందించి స్వయం ఉపాధికి చేయూతనివ్వాలన్నారు, రుణాలు తీసుకున్న వారు యూనిట్లు స్థాపించారా లేదా అన్నది నిశితంగా పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. స్వయం సహాయక సంఘాలకు పూర్తి స్థాయిలో లింకేజీ రుణాలు పంపిణీ చేయాలని,సబ్సిడీ రుణాల పంపిణీలో జాప్యం చేయవద్దని సూచించారు.వీధి వ్యాపారులకు విరివిగా ముద్ర రుణాలతో పాటు స్టాండ్ అప్ ఇండియా కింద రుణాలు అందించాలన్నారు.
కూరగాయలు పంటల (హార్టికల్చర్) విభాగం కు చెందిన రుణాలను త్వరగా రైతులకు అందించేందుకు క్షేత్రస్థాయిలో ప్రణాళికా ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు,
ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, ఆర్బీఐ ఎల్.డీ.ఓ డిబోజిత్ బారువ, డీఆర్డీఓ మధుసూదన రాజు, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ కె .యాదగిరి,నాబార్డు ఏజీఎం చైతన్య రవి,డిఏఓ విజయనిర్మల, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, డిహెచ్ఓ జి.మరియాన్న, మెప్మా పీడీ విజయ, ట్రైబల్ వెల్ఫేర్ దేశి రామ్ నాయక్, జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్ శ్రీమన్నారాయణ రెడ్డి, యుబీఐ డీజీఎం కమలాకర్, డిసీసీబి బి.కృష్ణమోహన్, సిఎఫ్ఎల్ కౌన్సిలర్స్ షరీఫ్, వేణు,వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

## బాల కవయిత్రి కావ్యశ్రీ కి తెలంగాణ సారస్వత పరిషత్ ఆహ్వానం



తెలు సమయం దంతాలపల్లి నవంబర్ 19 దంతాలపల్లి మండలం దాట్ల గ్రామ బాలసాహితీవేత్త జంపాల కావ్యశ్రీకి తెలంగాణ సారస్వత పరిషత్తు నుంచి ఆహ్వానం అందిందని. ఈ నెల ఇరవై మూడున శాంతా - వసంతా ట్రస్ట్ సౌజన్యంతో హైదరాబాద్ లోని అబిడ్స్ వద్ద డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో నిర్వహించే కోడూరు శాంతమ్మ స్మారక బాలల సాంస్కృతికోత్సవం లో జంపాల కావ్య శ్రీ పాల్గొననున్నదని. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం వక్తృత్వం, పుస్తక సమీక్ష, దేశ భక్తి గీతాలు, ఏకపాత్రాభినయం, వ్యాస రచన పోటీలు, సదస్సులు నిర్వహించనుండగా దాట్ల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థి జంపాల కావ్య శ్రీ స్వీయ రచన "శ్రీ కావ్యం శతకం "పద్య సంపుటి లో సృజనానుభవాలను వివరించనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు బుధవారం తెలిపారు. ఇది తనకు లభించిన గొప్ప అవకాశంగా భావిస్తున్నట్లు, బాల అతిథిగా ఈ సదస్సులో దాట్ల గ్రామం నుండి పాల్గొనడం నూతనోత్సాహాన్ని నింపిందని, భవిష్యత్ లో మరిన్ని రచనలతో అందరి మన్ననలను పొందాలనుకుంటున్నట్లు కావ్య శ్రీ తెలిపారు.

# ప్రభుత్వ తోడ్పాటుతో మహిళలు ఆర్థికంగా బలపడాలి: మంత్రి జూపల్లి.

తొలి సమయం, వనపర్తి, నవంబర్ 19మహిళా అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తూ.. వారి అభివృద్ధికి దేశంలో ఎక్కడా లేని విధంగా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. జిల్లాల కలెక్టర్లు, మహిళా సమాఖ్య ప్రతినిధులతో కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం మహిళా సమాఖ్య సంఘాలతో మంత్రి జూపల్లి కృష్ణారావు సమావేశ మయ్యారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఇందిరా మహిళా శక్తి పథకం పలు కార్యక్రమాలు చేపడుతోంది. స్వయం సహాయక సంఘాలకు విరివిగా రుణాలను అందిస్తోంది. క్రమశిక్షణకు, నమ్మకానికి ప్రతీకలుగా నిలిచిన మహిళా సంఘాలకు ఒకపక్క రుణాలను అందిస్తూ వారి ఆర్థిక స్వావలంబన కోసం పెట్రోల్ బంకులు, క్యాంటీన్లు, సోలార్ పవర్ యూనిట్ల ఏర్పాటు చేయిస్తోందని వివరించారు. ప్రభుత్వ తోడ్పాటుతో మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించడమే కాకుండా సామాజికంగా కూడా ప్రగతి పథంలో పయనించేలా సమాఖ్యలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహిళలు కష్టపడి పైసా పైసా కూడబెట్టిన డబ్బును అనవసర ఖర్చులకు పెట్టకుండా, అవసరం ఉన్నప్పుడు మాత్రమే వినియోగించాలి. అలా చేస్తే అప్పుల భారంలో పడకుండా ఉంటారు. ముఖ్యంగా మహిళలు తమ కూడబెట్టుకున్న సంపదను తమ పిల్లలను కార్పోరేట్ స్కూళ్లలో ఖర్చు చేస్తున్నారని వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు, నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ కార్పోరేట్ స్కూళ్ల వైపు చూస్తున్నారు. మహిళ సంఘ సభ్యులు.. గ్రామీణ మహిళలను చైతన్యం పరిచి, ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లల్ని చేర్చే విధంగా చూడాలని కోరారు. ఈ సమావేశంలో నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, కలెక్టర్ బాదావత్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.







## కళ్యాణలక్ష్మి-షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

### పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి



తొలి సమయం పాలకుర్తి నవంబరు 19పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణలక్ష్మి%-%షాదీ ముబారక్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ — కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పాల్గొని మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 19 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 19,00,304/- విలువైన చెక్కులను అందజేశారు. అదేవిదంగా కొడకండ్ల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 9 మంది లబ్ధిదారులకు 9,00,144/- రూ లబ్ధిదారులకు పంపిణీ చేసిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పేద కుటుంబాల వివాహ ఖర్చులకు ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం పలువురు కుటుంబాలకు బలంగా నిలుస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి అర్హులైన కుటుంబానికి పథకం ప్రయోజనాలు చేరేలా చర్యలు కొనసాగుతాయని వారు పేర్కొన్నారు..కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బ్లాక్ మండల అధ్యక్షులు, తాజమాజి ప్రజాప్రతినిధులు, పాలకుర్తి, కొడకండ్ల, మండల అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు..

### ఘనంగా జేపసీ చైర్మన్ రాచాల యుగేందర్ గౌడ్ జన్మదిన వేడుక



తొలి సమయం శ్రీరంగాపూర్ నవంబర్ 19 బిసి పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ గారిది జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన: శ్రీరంగాపూర్ బిసి పొలిటికల్ జెఎసి మండల అధ్యక్షుడు ధర్మేందర్ సాగర్ గ్రామ అధ్యక్షుడు సోప్పరి రమేష్ మండల ఉపాధ్యక్షులు గుంటి రవి సాగర్ మండల ప్రధాన కార్యదర్శి ఆస్కాని రమేష్ మండల కార్యదర్శి తోట రవి మండల నెంబర్ అల్వాల నవీన్ గౌడ్ గ్రామ కార్యదర్శి తోట భాస్కర్ అజరుద్దీన్ కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు

## పోలీసుల నిర్లక్ష్యం.. సర్కారు వైఫల్యం వల్లే కర్రె రాజశేఖర్ కుల దురహంకర హత్య




తొలి సమయం నర్సింహులపేట నవంబర్ 19 : కులోన్మాదులుగా వ్యవహరించిన కొందరు వ్యక్తులు అత్యంత అమానవీయంగా ఒక దళితుడిని హత్య చేయడం వెనుక ప్రభుత్వ వైఫల్యం.. పోలీసుల నిర్లక్ష్యం ప్రధాన పాత్ర పోషించాయని కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాది నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామంలో రాజశేఖర్ అనే దళితుడిని హత్య ఖండిస్తూ కేవీపీఎస్ నరసింహుల పేట మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. కెవిపిఎస్ నాయకులు మందుల యాకూబ్ మాట్లాడుతూ దళిత యువకుడు రాజశేఖర్ ను అర్ధరాత్రి కిడ్నాప్ చేసి హత్యకు పాల్పడి అత్యంత దారుణంగా దహనం చేయడం ఘోరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నెలరోజుల క్రితమే ఈ కేసు వ్యవహారం పోలీసులు దృష్టిలో ఉందని కానీ బాధితుడి కుటుంబాన్నే టార్గెట్ చేసిన పోలీసులు వారిని బెదిరించడం, పెళ్లికి నిరాకరించడం జరిగిందని అన్నారు. వెంకటేష్(అమ్మాయి తండ్రి) మృతుడి ఇంటికి వెళ్లి రాజశేఖర్ ను బయటికి తీసుకు వెళ్లినప్పుడే అతని భార్య పోలీసులకు ఫిర్యాదు చేసిందని, అయినప్పటికీ విచారణలో నిర్లక్ష్యం చేయడం వల్ల రాజశేఖర్ మరణించాడని పేర్కొన్నారు. తమ్ముడు ప్రేమకు సంబంధించి అన్నను ఒకవైపు పోలీసులు వేధించడం, మరోవైపు యువతి తండ్రి హత్యకు పాల్పడడం అత్యంత దారుణం అన్నారు. రాష్ట్రంలో కుల దురహంకార హత్యలు రోజురోజుకీ పెరుగుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కుల దురాహంకర హత్య ల పై శాసనసభలో చర్చించి కులాంతర వివాహాల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా నిందితులను కఠినంగా శిక్షించకపోతే పోలీసు కార్యాలయాలను ముట్టడించడానికి కూడా వెనుకాడమని స్పష్టం చేశారు. రాజశేఖర్ కుటుంబానికి పోలీసులు రక్షణ కల్పించాలని అన్నారు. అదేవిధంగా వారి కుటుంబానికి రూ. 50 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజశేఖర్ భార్య కు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు .పోలీసులు ఇకనైనా దళితులకు రక్షణ కల్పించకపోతే పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రత్యేకంగా కులాంతర వివాహిత రక్షణ చట్టం కోసం నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిర్ర సతీష్ బానోత్ సర్వన్ వెంకన్న నరేష్ తదితరులు పాల్గొన్నారు

## వయో వృద్దుల కోసం ప్రతిష్టాత్మక చట్టం ఉన్నది..

### తల్లి దండ్రులను సరిగా బాధ్యత తీసుకొని వారిపై చట్ట పరమైన చర్యలు ఉంటాయి...

### అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొ ప్పో..

తొలి సమయం మహబూబాబాద్, నవంబర్. 19:అక్టోబర్ 1న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల, వయో వృద్ధుల శాఖ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆద్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో ముఖ్య అతిదిగా పాల్గొని అంతర్జాతీయ వయోవృద్దుల దినోత్సవం - 2025 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ




సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధుల కొరకు ప్రతిష్టమైన సంక్షేమ చట్టం ఉందని.. తల్లిదండ్రులను సరిగా చూసుకోని వారి పై చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకోవచ్చున్నారు . వృద్ధుల సంక్షేమం, ఆరోగ్యం, ప్రభుత్వ పథకాల అమలు, వారి సమస్యలు, ఆవశ్యకతలపై విస్తృతంగా చర్చించారు. వృద్ధుల జీవన విధానాన్ని మెరుగుపరిచే దిశగా మరిన్ని సంక్షేమ చర్యలను తీసుకెళ్లేందుకు అధికార వర్గం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ ఐసిడిఎస్ అధికారి సభిత, విభాగం సీడీపీఓ లు, సూపర్వైజర్లు, తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అద్యక్షులు రుద్రారపు ముత్తయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉల్లి విశ్వనాధచారి, సిబ్బంది నాయకులు, సభ్యులు మరియు వయోవ్రుద్దులు తదితరులు పాల్గొన్నారు.

## 24న ఐటీడీఏ ఎదుట టిపిటిఎఫ్ నిరసన ప్రదర్శన.

### టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్.



తొలి సమయం, ఇల్లందునవంబర్ 19.రిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలలో ఉన్న పండిట్స్,పిఈటి పోస్టులను వెంటనే అప్గ్రేడ్ చేసి పండిట్లు,పిఈటిలకు పదోన్నతులు ఇవ్వాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ డిమాండ్ చేశారు.వైటిసి ఇల్లందులో జరుగుతున్న గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల శిక్షణ కేంద్రాన్ని సందర్శించివారుమాట్లాడుతూ.గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఇస్తున్న వృత్యంతర శిక్షణను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేయాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని యాజమాన్యాలలో లాంగ్వేజ్ పండిట్స్,పీఈటీ పోస్టులను అప్గ్రేడ్ చేసి పదోన్నతులు ఇచ్చారని,కేవలం గిరిజన సంక్షేమ శాఖలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలలోని లాంగ్వేజ్ పండిట్స్,పిఈటి పోస్టులను మాత్రమే అప్గ్రేడ్ చేయలేదని,వాటిని వెంటనే అప్గ్రేడ్ చేసి వారికి పదోన్నతులు ఇవ్వాలని,సిఆర్టిలకు,డైలీ వేజెస్ వర్కర్లకు మినిమం టైమ్ స్కేల్ ఇవ్వాలని,వారి సర్వీసును రెగ్యులరైజ్ చేయాలని,వారికి ప్రతి నెల ఒకటవ తేదీన జీతాలు చెల్లించాలని అన్నారు.జీవో 317 అలకేషన్లో అనేకమంది ఉపాధ్యాయులు స్థానిక జిల్లాలో కాకుండా వేరువేరు జిల్లాలకు అలకేట్ చేయబడడం వల్ల వారు వారి యొక్క స్థానికతను కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున వారందరినీ వారి స్థానిక జిల్లాలకు అలకేట్ చేసి న్యాయం చేయాలని, జీవో 317 డిప్యూటేషన్లలో కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలలో అవకాశాలు కల్పించాలని,అన్ని కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలలో రెగ్యులర్ పోస్టులను మంజూరు చేయాలని,అన్ని ప్రాథమిక పాఠశాలలకు పిఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలని,సర్వీస్ పర్సన్లను నియమించాలని,ఆశ్రమ ఉన్నత పాఠశాలలకు అన్ని రకాల గ్రాంట్లు విడుదల చేయాలని,గిరిజన సంక్షేమ శాఖలో కామన్ సర్వీస్ రూల్స్ రూపొందించి ఉపాధ్యాయులకు గ్రేడ్ వన్ హెచ్డబ్ల్యూఓ,ఎటిడిఓ,డిటిడిఓ,డిడిలుగా ప్రమోషన్లలో అవకాశాలు కల్పించాలని,అన్ని ఆశ్రమ ఉన్నత పాఠశాలలకు హెచ్డబ్ల్యూఓ పోస్టులు మంజూరు చేయాలని,అన్ని వసతి గృహాలను ఆశ్రమ పాఠశాలలుగా కన్వర్ట్ చేయాలని,అన్ని జిల్లాలలో ఒకే విధమైన పరిపాలన పర్యవేక్షణ మరియు అకడమిక్ విధానం అమలు చేయాలని,గిరిజన సంక్షేమ శాఖలో ప్రత్యేక టిఆర్టిని నిర్వహించి ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 24న ఐటీడీఏ భద్రాచలం కార్యాలయం ఎదుట, డిసెంబర్ 12న కమిషనర్ గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం హైదరాబాద్ ఎదుట టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన కలదని,ఈ నిరసన ప్రదర్శనలలో ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు,సిఆర్టిలు,డైలీ వేజెస్ వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జి. భాగ్యరావు,జి. కిషన్,ఖమ్మం జిల్లా కార్యదర్శి జి. శ్రీనివాస్,సుజాతనగర్ మండల ప్రధాన కార్యదర్శి బి. తారాసింగ్,జిల్లా కౌన్సిలర్ ఎస్కే. నాగుల్ మీరా, మూన,బి. హరిసింగ్ పాల్గొన్నారు

దిన పత్రిక తొలి సమయం


## తొర్రూరు ఎస్ఐ ఉపేందర్ పై చర్యలు తీసుకోవాలి

### తొర్రూరు ఎస్సై వలన మేము చనిపోతాం



తొలి సమయం తొర్రూరు నవంబర్ 19తొర్రూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన మహిళ భూ సమస్యల తమకు న్యాయం చేయలేదని ఉపేందర్ ఎస్సై కావాలని మా కేసును అవాయిడ్ చేశాడని మనస్థాపాన్ని గురై మాకు న్యాయం చేయాలని ఫ్లకాడు పట్టుకొని తొర్రూరు నందు ట్యాంక్ ఎక్కి నిరసన వ్యక్తం చేసినా మహిళ భూ వివాదంలో మాకు అన్యాయం చేశాడంటూ తెలిపారు

### డాక్టర్ పసుమర్తి సాయి చరిష్మా కు సన్మానం



తొలి సమయం, ఇల్లందునవంబర్, 19. ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలలో గత రెండున్నర సంవత్సరాలుగా వైద్య సేవలు అందిస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తున్న డాక్టర్ పసుమర్తి సాయి చరిష్మాను బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఇన్‌చార్జ్ ప్రొద్దుటూరి నాగేశ్వరరావు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవ ధ్యేయంగా వైద్య సేవలను అందిస్తున్న యువ వైద్యురాలిని అభినందిస్తూ, ఇటీవలి కాలంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం గర్వకారణమన్నారు. సేవాభావంతో ముందుకు సాగుతూ భవిష్యత్తులో మరెన్నో సేవలను పేద ప్రజలకు అందిస్తారన్న నమ్మకం వ్యక్తం చేశారు.అనంతరం డాక్టర్ సాయి చరిష్మాకు మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ పట్టణ, యువజన సంఘం అధ్యక్షులు అర్వపల్లి రాధాకృష్ణ, నరేంద్రుల అను బాబు తదితరులు పాల్గొన్నారు.

### రోడ్ల అభివృద్ధి కోసం ఇల్లందులో బీఆర్ఎస్ ధర్నా



తొలి సమయం, ఇల్లందు నవంబర్, 19మున్సిపల్ పరిధిలో గుంతలుపడిన రోడ్లను ,మరమ్మతులు చేయాలని బి ఆర్ ఎస్ ఇల్లందు శ్రేణుల ధర్నా. జిల్లా పార్టీ అధ్యక్షుడు రేగ కాంతారావు పిలుపు మేరకు గత మూడు నెలలుగా జిల్లాలో రోడ్ల మరమ్మత్తుల కోసం ధర్నాలు జరుగుతున్నాయి. అందులో భాగంగానే ఈ రోజు ఇల్లందు బి ఆర్ ఎస్ నాయకులు రోడ్లను మరమ్మత్తు చేయాలని పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ జబ్బార్ నేతృత్వంలో ఇల్లందు మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నాచేసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా [illegible]డిగాల రాజేందర్ మాట్లాడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దని ప్రభుత్వం ఉన్నది ప్రజలకోసమేని , జిల్లాలో డి ఎం ఎఫ్ టి నిధులను ఉపయోగించి రోడ్లను అభివృద్ధి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో.. టిబిజికెఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీఎస్.రంగనాథ్,ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ , టేకులపల్లి ఉపాధ్యక్షులు చీమల సత్యనారాయణ నారపాక వసంతరావు ,ఎర్రవెల్లి కృష్ణయ్య, లలిత్ పాసి, పట్టణ మహిళా నాయకురాలు మధార్ బీ,మాజీ కౌన్సిలర్ కడగంచి పద్మావతి, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

### కేజీబీవీలో అధికారులు తనిఖీలు




తొలి సమయం శ్రీరంగాపూర్ నవంబర్ 19 శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో ఏర్పాటుచేసిన మండల స్థాయి పిల్లల ప్రొటెక్షన్ కమిటీ సభ్యుల కార్యక్రమంలో మండల అధికారులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన మధ్యాహ్న భోజన పథకాన్ని స్థానిక తాసిల్దార్ రాజు పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై హిమబిందు. ఎంపీడీవో రవి నారాయణ. ఎంఈఓ. వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ మాజీ ప్రధాని ఇంధీరా గాంధీ 108 వ జయంతి వేడుకలు.

తొలి సమయం, ఇల్లందునవంబర్ , 19.ఇల్లందు జగదాంబ సెంటర్,క్యాంప్ కార్యాలయం,పాత లింగాల రామ్ రెడ్డి నివాసం నందు ఇంధీరా గాంధీ చిత్రపటానికి ఎమ్మెల్యే నివాళి.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ,ఇంధీరా గాంధీ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం, వారి ఆశయాలకు అనుగుణంగా పనిచస్తుందనీ ఎమ్మెల్యే కనకయ్య అన్నారు.ఇందిరా గాంధీ దేశ అభివృద్ధి కోసం నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టారు.గరీబ్ హఠావో అనే నినాదంతో దేశంలో పేదరిక నిర్మూలనకు ఎంత గానో కృషి చేసారు.ప్రజల దీవెనలతో ఏర్పడిన రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అర్హులైన వారందరికి రేషన్ కార్డు,సన్న బియ్యం,ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తు ముందుకు సాగుతుందనీ అన్నారు.

చిత్రపటానికి పూలమాలవేసి నివాళిఘటించిన ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలోవారి వెంట ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు ,ఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపిపి మండల రాంమహేష్,మాజీ మున్సిపల్ చైర్మెన్లు యదలపల్లి అనసూర్య,దమ్మాలపాటి వెంకటేశ్వరావు, ఎస్.కె జానీ,ఇల్లందు టౌన్,మండలం అధ్యక్షులు దొడ్డా డానియల్,పులి సైదులు,కామేపల్లి మండల పార్టీ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి,నాయకులు మడుగు సాంబమూర్తి,బోళ్ళ సూర్యం,చిల్లా శ్రీనివాస్ , పి ఏ సి ఎస్ చైర్మన్ మెట్ల కృష్ణ,ఇల్లందు నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు



ఈసం లక్ష్మణ్,తాటి భిక్షం,మూతి క్రిష్ణ,పొటు రవి,ఎట్టి హరికృష్ణ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బుల్లి రాజు కుంజ వసంతరావు,మాళోత్ బావు సింగ్,ఇల్లందు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పూనెం మధు,ధనసరి రాజు, మాజీ సర్పంచులు కల్తి పద్మ ,పాయం స్వాతి ,మడుగు వెంకటలక్ష్మి,టౌన్,మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప,మోకాళ్ళ వెంకటమ్మ .కామేపల్లి మండల కాంగ్రెస్ కమిటీ టీం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు

## ఆర్టీసీ ని ప్రభుత్వం లో విలీనం చేయాలి.

### టి. ఎం. యు.రీజినల్ కార్యదర్శి కృష్ణ.

తొలి సమయం, ఇల్లందునవంబర్, 19. ఇల్లందు లో స్థానిక ఐ ఎఫ్ టి యు కార్యాలయం లో జరిగిన ఇల్లందు ఆర్టిసి తెలంగాణ మజ్దూర్ యూనియన్ (టి ఎం యు)డిపో కమిటీ సమావేశం జరిగింది ఈ సమావేశానికి డిపో అధ్యక్షులు పి. క్రిష్ణయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిధిగా పాల్గొన్న టి ఎం యు రీజినల్ కార్యదర్శి ఏ. కృష్ణ మాట్లాడుతూ ఆర్టీసీ ని ప్రభుత్వం లో విలీనం చేయాలని, రెండు పే స్కేల్స్ పెండింగ్ లో ఉన్నాయి వాటిని తక్షణమే అమలు చేయాలని, ఆర్టీసీ లో కార్మిక సంఘాలను రద్దు చేసిన తరువాత విపరీతమైన పని భారాలను మోపి కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురించేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో ఆర్టిసి కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం విజయవంతం అవడం లో డ్రైవర్, కండక్టర్లదే కీలక పాత్ర.ఒక్కొక్క బస్సు లో 80 నుండి 100 మంది ప్రయానికులతో సర్వీస్ చేస్తుండగా చిన్న పొరపాటు జరిగినా డ్రైవర్, కండక్టర్ ల పై ఉద్యోగాలు పోతున్నాయి ఈ విషయం పై ప్రభుత్వం స్పందించి "ఉద్యోగ భద్రత" కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశం లో రీజినల్ చైర్మన్ మెరుగు. రవీంద్రనాధ్,డిపో కార్యదర్శి ఖలీల్ పాషా పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతంలోని భూములపై సర్వ హక్కులు ఆదివాసీలకే






తొలిసమయం కొత్తగూడ :ఏజెన్సీ భూములపై పూర్తి హక్కులు ఆదివాసీలకే" అని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు సువర్ణ పాక వెంకట రత్నం హెచ్చరించారు. తుడుం దెబ్బ మండల అధ్యక్షులు పూనేం సందీప్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ%-% 5వ షెడ్యూల్, 1/59, 1/70, %బా=%, పేసా-1996 వంటి చట్టాలు ఉన్నప్పటికీ గిరిజనేతరుల వలసలు, భూవ్యవహారాలు పెరగడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో భూములు అక్రమంగా కొనుగోలు చేయడం, రేట్లు పెరగడం జరుగుతుందంటూ ఆరోపించారు. అధికారులు పర్యవేక్షణ పెంచి భూ అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివాసీలు అప్రమత్తంగా ఉండి తమ పూర్వీకుల హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. %ుణా్రూ్రా% ఏజెన్సీ ప్రాంతాలపై దృష్టి సారించి పేసా చట్టంపై గ్రామ కమిటీల ద్వారా అవగాహన కల్పించాలని కోరారు.కార్యక్రమంలో తుడుం దెబ్బ నాయకులు ఇర్ప రవి, తుర్స కృష్ణ, అలెం లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కన్న కూతురిపై తండ్రి అత్యాచారం- 178 ఏళ్ల జైలుశిక్ష

### రేపిస్ట్ తండ్రికి 178 ఏళ్ల కఠిన కారాగాశిక్ష- ఏడాది వ్యవధిలో మైనర్ కూతురిపై మూడుసార్లు అత్యాచారం- పోక్సో ప్రకారం 120 ఏళ్ల శిక్ష, 'ఐపీసీ ప్రకారం 58 ఏళ్ల శిక్ష

కరళలోని మంజేరి పట్టణ పోక్సో కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. సొంత కూతురిపై మూడుసార్లు అత్యాచారానికి పాల్పడిన ఓ కామాంధుడికి 178 ఏళ్ల కఠిన కారాగార శిక్షను విధించింది.బాధిత బాలిక మలప్పురం జిల్లా అరీకోడ్ పట్టణ వాస్తవ్యురాలు. 2022 సంవత్సరం నాటికి ఆమె వయసు 8 ఏళ్లు. బాలిక తండ్రి వయసు 43 ఏళ్లు. అతడు మహిళలను తప్పుడు దృష్టితో చూసేవాడు. 2021 సంవత్సరంలో పొరుగు ఇంట్లో ఉండే ఓ దివ్యాంగ మహిళపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ కేసులో జైలుకు వెళ్లి, బెయిల్‌పై బయటికొచ్చాడు. అయినా అతడి ప్రవర్తనా విధానం కానీ, వ్యవహార శైలి కానీ కొంచెం కూడా మారలేదు. బెయిల్‌పై ఇంట్లో ఉన్న టైంలో తన కన్న కూతురినే తప్పుడు దృష్టితో చూడటం మొదలుపెట్టాడు. 2022 సంవత్సరం జూన్‌లో ఇంట్లో నిద్రిస్తున్న కుమార్తెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. కన్న కూతుర్ని కంటికి రెప్పలా కాపాడాల్సిన బాధ్యతను మరిచి, కామాంధుడిలా ప్రవర్తించాడు. 2022 జనవరి నుంచి 2023 జనవరి మధ్యకాలంలో ఆ బాలికపై తండ్రి మూడుసార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. దీని గురించి ఎవరికైనా చెబితే



చంపేస్తానని బెదిరించాడు. దీంతో అత్యాచారం గురించి ఆ చిన్నారి ఎవరికీ చెప్పలేదని బాధితురాలి తరఫున కేసును వాదించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ సోమసుందరం వెల్లడించారు.చివరకు బాధిత బాలిక ధైర్యం చేసింది. తనపై తండ్రి మూడుసార్లు అత్యాచారానికి పాల్పడ్డాడన్న విషయాన్ని తల్లికి చెప్పింది. ఇది విని ఆగ్రహంతో రగిలిపోయిన బాలిక తల్లి, తన భర్తను నిలదీసింది. ఎందుకలా చేశావ్ అని ప్రశ్నించింది. దీంతో బాలిక తల్లిదండ్రుల మధ్య పెద్ద వాగ్వాదం జరిగింది. అనంతరం బాలిక తండ్రి ఇంటి నుంచి వెళ్లిపోయాడు. ఈ గొడవ జరిగిన మరుసటి రోజు, బాధిత బాలిక స్కూలుకు వెళ్లింది. ఆ బాలిక ప్రైవేటు పార్ట్ నుంచి రక్తస్రావం అవుతుండటాన్ని ఓ టీచర్ చూసి, రుతుస్రావం జరుగుతోందని భావించింది. చిన్నారిని ఆస్పత్రికి తీసుకెళ్లింది. ఏం జరిగిందని డాక్టర్ ప్రశ్నించగా, పొరపాటున తన తండ్రి కాలు పొత్తి కడుపునకు తగిలిందని బాలిక తెలిపింది.

పూసగుచ్చినట్టుగా టీచర్‌కు చెప్పిన బాలిక

ఈ ఘటన జరిగిన కొన్ని రోజుల తర్వాత కీలక పరిణామం చోటుచేసుకుంది. మంచి, చెడు స్పర్శల గురించి ఓ టీచర్ పాఠాన్ని చెబుతుండగా బాధిత బాలిక నిజాన్ని చెప్పేసింది. తన తండ్రి వల్ల ఎదుర్కొన్న నరకయాతనను టీచర్‌కు బాలిక పూసగుచ్చినట్టుగా వివరించింది. ఈ వివరాలు విని షాక్‌కు గురైన టీచర్, వెంటనే దీనిపై అరీకోడ్ పోలీసులకు సమాచారాన్ని అందించింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. తల్లి సమక్షంలోనే బాధిత బాలిక వాంగ్మూలాన్ని పోలీసులు రికార్డ్ చేశారు.ఈ లెక్కన 178 ఏళ్ల జైలుశిక్ష పడింది

ఈ కేసుపై కేరళలోని మంజేరి పట్టణ పోక్సో కోర్టులో విచారణ జరిగింది. కన్న కూతురితో అత్యంత క్రూరంగా ప్రవర్తించిన తండ్రికి శిక్షలో ఎలాంటి తగ్గింపునూ ఇచ్చేది లేదని కోర్టు వ్యాఖ్యానించింది. పోక్సో చట్టంలోని 5ఎం, 5ఎన్, 5ఎల్ సెక్షన్ల కింద బాలిక తండ్రిపై నమోదు చేసిన అత్యాచారం, అతిక్రమణ, బెదిరింపు అభియోగాలు నిరూపితం అయ్యాయి. దీంతో ఒక్కో సెక్షన్‌కు 40ఏళ్లు చొప్పున అతడికి 120 ఏళ్ల జైలుశిక్షను విధించారు. ఐపీసీలోని వివిధ సెక్షన్ల కింద మరో 58 ఏళ్ల కఠిన కారాగార శిక్ష పడింది. ఇవన్నీ కలుపుకుంటే మొత్తం 178 ఏళ్ల కఠిన కారాగార శిక్ష అయింది. మరో అత్యాచారం కేసులో బాలిక తండ్రి ఇప్పటికే జైలులో ఉన్నాడు. ప్రస్తుతం అతడి వయసు 46 ఏళ్లు. చట్టం ప్రకారం అన్ని శిక్షలను ఏకకాలంలో అనుభవించాల్సి ఉంటుంది. దీంతో 178 ఏళ్ల కఠిన కారాగార శిక్షను 40 ఏళ్లకు పరిమితం చేయనున్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101